సత్యానందంకు జాతీయ ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర - జలుమూరు: మండలం కరవంజ గ్రామానికి చెందిన విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు లోకనాథం సత్యానందం మాస్టర్‌కి విజయవాడ శ్రీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కత్తి మండ ప్రతాప్ జన్మదినం సందర్భంగా వివిధ రాష్ట్రాలు జిల్లాల నుండి వచ్చిన సాహిత్య వేత్తలను బుధవారం ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా కలబంద గ్రామానికి చెందిన సత్యానందంకు ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ తెలుగు రచించిన వేదిక సభ్యులు పలువురు ఆయన్ని సన్మానించారు. దూరదర్శన్ డైరెక్టర్ కొండలరావు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని సంస్థ నిర్వాహకులు అందరికీ పేరుపేరునా సత్యానందం మాస్టర్ ధన్యవాదాలు తెలిపారు.

కార్గో ఎయిర్ పోర్ట్‌కై బలవంతపు భూసేకరణ ఆపాలి

23న శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద ధర్నా

విశాలాంధ్ర - పలాస: పచ్చదనంతో కళకళలాడుతున్న ఉద్దానం ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం ప్రభుత్వం చేపట్టే బలవంతపు భూసేకరణ ఆపాలని, సముద్రతీర ప్రాంతాన్ని కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయొద్దంటూ ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటి, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. పోరాటంలో భాగంగా ఈనెల 23న శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద పోరాట కమిటీ, వామపక్షాల నాయకులు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తీర ప్రాంతంలో పాలక పార్టీలు అనుసరిస్తున్న విధ్వంసకర అభివృద్ధిలో భాగంగా పలాస నియోజకవర్గం పరిధి మందస, వజ్రపుకొత్తూరు మండలాల సముద్ర తీర ప్రాంతంలో కొత్తగా గ్రీన్ ఫీల్డ్ కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఏపీ ఏడిసిఎల్ (ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) సూచనల మేరకు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్టోబర్ నెలలో పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తిస్తూ సర్వే నిర్వహించడానికి సంబంధిత శాఖలకు ఉత్తర్వులను జారీ చేశారు. నవంబర్ నెలలో అధికారులు నిర్వహించిన సర్వే ప్రకారం మొత్తం 1383.71 ఎకరాల భూములను ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం గుర్తించినట్టు అధికారికంగా లెక్కలను తేల్చారు. ఇందులో 295. 12 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, మిగిలిన భూమి 1088.59 ఎకరాలను రైతుల నుంచి సేకరించి, నష్ట పరిహారం చెల్లింపు కోసం అంచనాలను కూడా అధికారులు రూపొందించారు. ప్రభుత్వ భూములని చెబుతున్న 295, 12 ఎకరాల భూమి కూడా ప్రస్తుతం వివిధ రూపాల్లో ప్రజల చేతుల్లోనే ఉంటూ రైతుల జీవన భృతికి ఉపయోగపడుతున్న భూములుగా ఉన్నాయి. మొత్తం ఈ 1400 ఎకరాల భూములు 20 గ్రామాలకు పైబడిన ప్రజలకు సంబంధించినవి. విశాల ప్రాతిపదికగా ప్రజాభిప్రాయానికి అనుగుణంగా సాగుతున్న ఈ పోరాటాన్ని ప్రభుత్వం గమనించి, కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం దిగి రాకపోతే ఉద్యమం తీవ్రతరం

ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణ ప్రతిపాదనను విరమించు కోకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని పలాస నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ చాపర వేణుగోపాల్ హెచ్చరించారు. పచ్చటి ఉద్దాన ప్రాంతంలో ఎడారిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు.

పలాస నియోజకవర్గం సిపిఐ కన్వీనర్ చాపర

అంగన్వాడీ భవనం పూర్తయ్యేనా...!

విశాలాంధ్ర - జలుమూరు: సారవకోట మండలం వెంకటాపురం పంచాయతీ శివ రాంపురం గ్రామంలో అసంపూర్తి నిర్మాణంతో ఉన్న అంగన్వాడి భవన నిర్మాణం పూర్త య్యేదెప్పుడని పలువురు ఎదురుచూస్తున్నారు. మూడేళ్ల క్రితం మంజూరైన ఈ భవనం నేటికీ పూర్తి కాకపోవడంతో అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. అతి మారుమూల గిరిజన గ్రామం అయినందున భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు పరిశీలించి సొంత భవన నిర్మాణం పూర్తి చేయాలని పలువురు కోరారు.

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సంతోష్, శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: శ్రీకాకుళం జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షులుగా బొత్స సంతోష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొన్న శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐవైఎఫ్ జిల్లా 23వ మహాసభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులుగా సిహెచ్.రవి, వాసుదేవరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గోరు వాసు, సహాయ కార్యదర్శిగా రాజేష్, కోశాధికారిగా కిరణ్‌లతో పాటు 13మంది కార్యవర్గ సభ్యులను, 17 మంది కౌన్సిల్ సభ్యులను ఈ మహాసభలో ఎన్నుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అందరికీ నైపుణ్యం కలిగిన విద్య, మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 6 నుండి 9వ తేదీ వరకు జరిగే రాష్ట్ర 22వ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన కోరారు.

బొత్స సంతోష్ కుమార్

శ్రీనివాసరావు

జర్నలిస్టులపై దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి

- ఏపీయూడబ్ల్యూజే టెక్కలి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బెండి

విశాలాంధ్ర - టెక్కలి: జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే టెక్కలి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు అన్నారు. ఇటీవలే పాతపట్నం సీనియర్ రిపోర్టర్ పెద్దింటి తిరుపతిరావుపై దాడి జరిగిన నేపథ్యంలో బుధవారం డీఎస్పీ డిఎస్ఆర్ విఎస్ఎన్ మూర్తికి ఏపీయూ డబ్ల్యూజే సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై ఎక్కడో ఒకచోట తరచూ దాడులు జరుగుతున్నాయని తెలిపారు. నిజాలను ప్రజలకి తెలియపరిస్తే తప్పు అంటూ కొంతమంది జర్నలిస్టులపై దాడులకి పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని యూనియన్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో సెక్రటరీ నర్సిపురం శేఖర్, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ప్రతినిధులు, జర్నలిస్టులు ఉన్నారు.

రైతులకు సబ్సిడీపై డ్రోన్లు మంజూరు

విశాలాంధ్ర - ఆమదాలవలస: రాష్ట్ర కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీపై అందిస్తున్న డ్రోన్లు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం చీమలవలస రైతు సేవా కేంద్రం పరిధిలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. సస్య రక్షణతో అపరాల పంటలలో అధిక దిగుబడిని పొంద వచ్చునన్నారు. రబీ కాలంలో పండించే అపరాల పంటలకు ఆశించే వివిధ రకాల చీడ పీడలు తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అపరాల పంట లను ఆశించే వైరస్ తెగుళ్లు, పల్లాకు తెగులు, మొవ్వ కుళ్ళు తెగులు, బొబ్బర తెగుళ్లను నివారించడానికి సమగ్ర సస్య చర్యలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సనపల చెల్లంనాయుడు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామ కళ్యాణం

విశాలాంధ్ర - టెక్కలి: మండలంలో స్థానిక రావివలస గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం ఆవరణంలో శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ కణితి కిరణ్ కుమార్, వైసీపీ నేత పేరాడ తిలక్ పాల్గొని స్వామి వారి ఆశీర్వచనం పొందారు. అనంతరం అక్కడ జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కవిటి: కవిటి మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) క్యాలెండర్‌ను ఎంఈవో ధనుంజయ మజ్జి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఐక్యతే ధ్యేయంగా ప్రతీ ఉపాధ్యాయుడు పని చేసి పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, బీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రామారావు, మండల అధ్యక్షులు హరిబాబు, కార్యదర్శి బి.చలపతి, సీఆర్పీ బి.తులసి, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు, బందోబస్తు, భద్రత పరమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి అధికారులను సూచించారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో 26వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమాయత్తమైందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. బుధవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. మైదానాన్ని అత్యంత పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలందరూ కూర్చొని వేడుకలను వీక్షించేందుకు సరిపడా సౌకర్యవంతమైన సీట్లు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలు, ఆహ్వానితుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వాహనాల పార్కింగ్‌కు స్థలాలు కేటాయింపు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి పోలీసులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పరిశీలనలో డీఆర్ఓ వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప పద్మావతి, ఆర్‌డీఓ సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్, డీఎస్పీ సిహెచ్ వివేకానంద, డీఎస్‌డీఓ శ్రీధర్, ఆర్ అండ్ బి ఎస్‌సి జాన్ సుధాకర్ పాల్గొన్నారు.

ఐతమ్ విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్‌పై శిక్షణ

విశాలాంధ్ర - టెక్కలి: ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ ఈసిఈ రెండో ఏడాది చదువుతున్న 280 మంది విద్యార్థులకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉన్న సిఎంస్ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా క్లౌడ్ కంప్యూటింగ్‌పై ఈనెల 20 నుండి ఫిబ్రవరి 15 వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఎడబ్ల్యూఎస్-క్లౌడ్ ఈజ్ ఎమర్జింగ్ టెక్నాలజీ, వైడ్ రేంజ్ ఆఫ్ కంపెనీస్ యుటిలైజేషన్ ది సర్వీసెస్, క్లౌడ్ టెక్నాలజీ హేజ్ వేరియజ్ బెనిఫిట్స్ ఫర్ డెవలపింగ్ ది అప్లికేషన్స్ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన వారణాశి అనిల్ కుమార్ ఈ తరగతులను నిర్వహిస్తున్నట్టు డైరెక్టర్ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌ఒడి డాక్టర్ వి.అశోక్ కుమార్, ఎపిఎస్ఎస్‌డిసి -స్పాక్ డాక్టర్ బి.రామారావు, ఈసిఈ కో-ఆర్డినేటర్ ఈలయ, సిఎంస్ సెక్షన్ కో-ఆర్డినేటర్ కె.బి.అనూషలు పర్యవేక్షణ చేస్తున్నట్టు డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర - పోలాకి: మండలంలోని మబగాం పంచాయతీ కాంచీపేట గ్రామానికి చెందిన మెండ రమణ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకుని బుధవారం వారి కుటుంబ సభ్యులకు ధర్మాన సోదరులు మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, మాజీ రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పరామర్శించారు. అనంతరం మబగాం పంచాయతీకి చెందిన వైశ్యరాజు దుర్గ మాతృమూర్తి వైశ్యరాజు జగదాంబ ఇటీవల కాలంలో స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీనియర్ పాత్రికేయున్ని పరామర్శించిన లోళ్ల

విశాలాంధ్ర - కవిటి: సోంపేట మండలం పలాసపురం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు పిరియ ప్రభాకర్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు పిరియ ప్రభాకర్‌ను విశాఖలో తన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభాకర్ త్వరగా కోలుకోవాలని రాజేష్ ఆకాంక్షించారు.

సాహోరే సాలిగూడు

విశాలాంధ్ర - సోంపేట: సంస్కార భారతి డిగ్రీ కళాశాల ఆవరణలో మొబైల్‌కి చిక్కిన అరుదైన వింత సాలిగూడు. దీనికి కళాశాల జువాలజీ అధ్యాపకులు పి.శ్రీకాంత్‌ను సంప్రదించగా ఆర్గియోప్ అనసూజా వర్గానికి చెందినదని ఇది ఎవరికీ హాని చేయని గోళాకార వీవర్స్ స్పైడర్ కుటుంబానికి చెందినదిగాను ఇండియా, పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులు, సీషెల్స్‌లలో మాత్రమే ఉంటాయని పేర్కొన్నారు.

మర్రిపాడులో ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం మర్రిపాడు గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశు వైద్య సిబ్బంది 14 పశువులకు చూడు పరీక్షలు, 21 లేగ దూడలకు నట్టల నివారణ మందులు, 18 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 35 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు, మర్రిపాడు సర్పంచ్ అట్టాడ రాంప్రసాద్, సంతబొమ్మాళి పశువైద్యాధికారి కే.అప్పలసూరి, సంతబొమ్మాళి మండలం పారా వెటర్నరీ సిబ్బంది, పశు సహాయకులు, అటెండర్స్ గోపాల్ మిత్రలు పాల్గొన్నారు.

సిరిపురం తేజేశ్వరరావుకు అభినందనల వెల్లువ



విశాలాంధ్ర - కొత్తూరు: బీజేపీ జిల్లా నూతన అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావుకు బీజేపీ శ్రేణులతోపాటూ కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు అభినందనలు తెలిపారు. అలాగే ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఎంఈఓ-1గా శ్రీరాములు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - పొందూరు: మండల విద్యాశాఖా దికారి-1గా జి.శ్రీరాములు బాధ్యతలు స్వీకరించారు. ఎచ్చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా ఉన్న శ్రీరాములుకు ఎంఈవో-1గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఎంఈవో-1గా పనిచేసిన రాజేంద్రప్రసాద్‌ను బదిలీ చేశారు. డీసీఈబీ సెక్రటరీగా ఉన్న రాజేంద్రప్రసాద్‌ను ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక బాధ్యత మాత్రమే నిర్వహించాలన్న నిబంధన మేరకు తిరిగి డీసీఈబీ సెక్రటరీగా వెళ్లారు. ఎంఈవో-1గా బాధ్యతలు చేపట్టిన శ్రీరాములును ఎంఈవో-2 రాజారావు, ఎంఆర్సీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసారు.

రైతులకు సబ్సిడీపై డ్రోన్లు

విశాలాంధ్ర - కవిటి: రైతులకు పురుగు మందులు పిచికారీ చేయుటకు సబ్సిడీపై డ్రోన్లు అందించడం జరుగుతుందని సోంపేట వ్యవసాయ ఉప సంచాలకులు జగన్మోహన్‌రావు అన్నారు. ఈ మేరకు బుధవారం రాజపురం, కమలాయి పుట్టుగలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పని ముట్లు ప్రభుత్వం మార్గదర్శకాలు వచ్చిన వెంటనే రైతులకు తెలియ జేస్తామని అన్నారు. అలాగే పిఎం కిసాన్‌కు సంబంధించి అడంగల్ ఉన్న రైతులు మీ పరిధిలోని ఆర్‌ఎస్కేలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి బి. దుర్గాప్రసాద్, సహాయకులు గణపతి, సనపల కామేశ్వర రావు, పి.సంతోష్, పి పాపారావు, మోహన్రావు పాల్గొన్నారు.

సమాచార నాణ్యతకు ప్రతిరూపం 'విశాలాంధ్ర దినపత్రిక'

విశాలాంధ్ర - శ్రీకాకుళం-స్పోర్ట్స్/క్రైం: విశాలాంధ్ర దినపత్రిక సమాచార నాణ్యతను కాపాడుతుందని, సమాజంలో ఉన్న ఎన్నో సమస్యలను వెలికితీస్తూ అధికారుల ద్వారా పరిష్కార మార్గాలను చూపుతోందని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సంపతిరావు గుణశేఖర రాజు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని జననీ తల్లి పిల్లల ఆసుపత్రిలో బుధవారం విశాలాంధ్ర - 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విశాలాంధ్ర దినపత్రిక పఠనం వలన విద్యార్థుల్లో చదువుపై ఆసక్తితో పాటు ఆత్మవిశ్వాసం మరింత పెంచుతుందన్నారు. సమాజంలో పలు సమస్యల పట్ల ప్రశ్నించే ధోరణి అలవడుతుందని తెలిపారు. తాను విశాలాంధ్ర దినపత్రికను ప్రతిరోజు చదువడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు.

పాడి సంపదను పెంచడమే లక్ష్యం

విశాలాంధ్ర - కవిటి: పాడి సంపదను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పశువైద్య శిబిరాలను నిర్వహిస్తుందని ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. బుధవారం శిలగాం గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిబిరాలను ప్రతీ పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పశువైద్యాధికారి కిరణ్‌కుమార్ పశువులకు టీకాలు, ఎద ఇంజక్షన్లు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు, టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కడియాల బాబురావు, జేవివో పురుషోత్తం, రవి, ఏహెచ్‌ఏ నీలవేణి, పాడి రైతులు సర్వేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

హోంమంత్రి చేతుల మీదుగా మధుసూదనరావుకు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర - రణస్థలం: విజయనగరంలో మోసానిక్ టెంపుల్‌లో జరిగిన విజయనగరం పార్లమెంట్ సర్వసభ్య సమావేశంలో ఎచ్చెర్ల నియో జకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో క్రియాశీలకంగా వ్యవ హరించినందుకు, మన టీడీపీ యాప్‌లో పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నందుకుగాను హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదగా ప్రశంసా పత్రంను తెలుగునాడు విద్యార్థి సమాఖ్య విజయనగరం పార్లమెంట్ కార్యదర్శి బాలి మధు సూదన్ రావు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకటరావు, కొండ్రు మురళి మోహన్, విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జునలు ఉన్నారు.

100 రోజుల పని దినాల కల్పనపై దృష్టిసారించండి

- ఎంపీడీవో హరిహరరావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: ఉపాధి హామీ పథకం సిబ్బంది క్షేత్రస్థాయిలో కూలీలకు వందరోజుల పనిదినాల కల్పనపై దృష్టిసారించాలని ఎంపీడీవో ఎస్.హరిహరరావు సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఉపాధి హామీ పథకం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్షేత్ర సహాయకుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో లక్ష్యాల మేరకు కూలీలకు ఉపాధిని కల్పించే దిశగా క్షేత్ర సహాయకులు దృష్టి సారించాలన్నారు. చెరువు పనులు చేపట్టేందుకు అవకాశాలు లేనందువల్ల వ్యవసాయ అనుబంధ పనులను మాత్రమే ప్రస్తుతం ప్రారంభించాలని అన్నారు. ప్రతి 50 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించే ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ పనులైన రహదారులు, కాలువలు క్షేత్రస్థాయిలో 100 శాతం ప్రారంభించారని సూచించారు. ఈ సమావేశంలో ఏపీవో శోభా దేవి, ఈసీ నారాయణమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రభాకర్‌రావు, టీవీ రమణ, మణికంఠ, తిరుపతిరావు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో తొలగిన లో-వోల్టేజ్ సమస్య

విశాలాంధ్ర - కంచిలి: మండలం ఎంఎస్ పల్లి గ్రామంలో పెద్ద వీధి, సొండి వీధి, కొత్త వీధి మరికొన్ని ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా లో వోల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మాదిన రామారావు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే అశోక్ బాబుకి తెలియజేయడంతో ఆయన వెంటనే స్పందించి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్‌తో యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించి పాత ఐరన్ స్తంభాలని తొలగించి సిమెంట్ స్తంభాలని ఏర్పాటు చేసి లోవోల్టేజీ సమస్యని తొలగించారు. విద్యుత్ కాంతులతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసారు. అలాగే ఎమ్మెల్యే అశోక్ బాబుకి, మాదిన రామారావుకి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

ఉపాధి కూలీలకు జాబ్ కార్డులు అందజేయాలి

విశాలాంధ్ర -నరసన్నపేట: ఉపాధి హామీ పథకంలో భాగంగా పట్టణంలో చెరువులు, కాలువలు పనిచేసే కూలీలకు జాబ్ కార్డులు అందచేయాలని మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు అన్నారు. బుధవారం స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ కళా మండపంపై 17వ సామాజిక తనిఖీకి సంబంధించి, గ్రామ సభ నిర్వహించారు. పంచాయితీ ఈ.ఓ పి.ద్రాక్షాయిణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామ సభలో వైస్ సర్పంచ్, కృష్ణబాబు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పట్టణంలో నాలుగు సచివాలయాల పరిధిలో ఉపాధి కూలీలకు సుమారు రూ. 1.60కోట్లు వేతనాలు అందచేశామన్నారు. అలాగే రానున్న ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నూతనంగా ఎన్ని పనులు గుర్తించారని ఉపాధి అధికారులకు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాన మంత్రి, డా.మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి వైస్ సర్పంచ్, కృష్ణబాబు, పంచాయితీ అధికారులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, మాజీ సర్పంచ్, గొద్దు చిట్టిబాబు, టిడిపి ప్రతినిధులు, జామి వెంకటరావు, పీస కృష్ణ, బోయిన సతీష్, సరిపల్లి మధు, సకలాభక్తుల గోవిందరావు, బతకల గోపి, ఆడిట్ అధికారులు, సురేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు శిక్షణా శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - పలాస : జాతీయ టెన్నికాయట్ పోటీలకు శిక్షణా శిబిరం పలాస క్రీడా మైదానంలో బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా టెన్నికాయట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్లా సంతోష్, ఎస్.వి.జోగారావు, క్రీడా ప్రోత్సాహకులు ఎం.భద్రయ్య, జె.మల్లేశ్వర రావు, రవిశంకర్ గుప్తా, కె.తారక్, కె.శంకరరావు, వ్యాయామవిద్య ఉపాధ్యాయులు వి.తవిటయ్య, బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఒడియా పాఠశాలలను తెలుగు పాఠశాలల్లో విలీనం చేయొద్దు

ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి

విశాలాంధ్ర - కవిటి : ఒడియా పాఠశాలలు తెలుగు పాఠశాలల్లో విలీనం చేయొద్దని ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీ.వో.నెం. 117 రద్దు చేసిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పునర్నిర్మాణంలో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాలోని ఒడియా మాధ్యమం,ఒడియా సెక్షన్ గల బైలింగ్వల్ పాఠశాలలను ఎట్టిపరిస్థితుల్లోను తెలుగు లేదా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విలీనం చెయొద్దని,బైలింగ్వల్ మోడల్ ప్రైమెరీ పాఠశాల, బెసిక్ ప్రైమరీ మరియు ఉన్నత పాఠశాలలో ఒడియా మాధ్యమం ఉపాధ్యాయులను ఇప్పటిలాగే ప్రత్యే కంగా కేటాయించాలని, ఒడియా మాధ్యమం కొనసాగించాలని, 3 కిలోమీటర్ల పరిధిలో ఒడియా మాధ్యమం ఉన్నత పాఠశాలలు లేని ప్రాథమికోన్నత పాఠశాలలు యధావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర పాఢి, బృందావన్ దొళాయి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లాలో మోడల్ ప్రైమెరీ స్కూల్స్ పునర్నిర్మాణంలో భాగంగా తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలల తో పాటు ఒడియా పాఠశాలలను కూడా విలీనం చెయ్యడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఒడియా పాఠశాలలను ఇతర పాఠశాలలో విలీనం చేయకూడదని,35 మంది విద్యార్థులున్న ఒడియా ప్రాథమిక పాఠశాలలను మోడల్ ఒడియా ప్రాథమిక పాఠశాలలుగా స్థాపించుటకు రాష్ట్ర,జిల్లా అధికారులు చర్యలు తీసుకొని ఒడియా విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆపోటా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర పాఢి,బృందావన్ దొళాయి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

రక్తదానంతో ప్రాణదానం : ఎమ్మెల్యే గౌతుశిరీష

విశాలాంధ్ర - పలాస : రక్తదానంతో వేరొకరికి ప్రాణదానం చేసిన వారవు తామని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసే ందుకు ముందుకు రావాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. టిడిపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా పలాస టీడీపీ కార్యాలయంలో బుధవారం గ్లో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంను పలాస నియోజకవర్గం సమన్వయకర్త వెంకన్న చౌదరితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో లేకపోవడం వలన అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదానంపై అపోహలు ఉన్నాయని దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. నియోజవర్గం నుంచి 1000 యూనిట్ల రక్తం ను సేకరించే గొప్ప కార్యక్రమానికి శ్రీకరం చుట్టామన్నారు. అపోహలకు తావీయకుండా పెద్ద సంఖ్యలో యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పలాస నియోజకవర్గ నలుమూలల నుంచి తెలుగు దేశం కార్యకర్తలు, అభిమానులు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన యువతీ, యువకులు, టిడిపి కార్యకర్తలు 737 మంది భారీ ఎత్తున ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఇది రాష్ట్రస్థాయిలో రికార్డు గా భావిస్తున్నారు. దాతలు నుంచి రక్తం సేకరణలో గ్లో స్వచ్ఛంద సంస్థ, ఎన్టీఆర్ ట్రస్టు, రిమ్స్, ప్రాణదాత వైద్య సిబ్బంది సేవలు అందించారు. రక్తదాన శిబిరం కేంద్రాల ఏర్పాట్లను ఎమ్మెల్యే శిరీష భర్త వెంకన్న చౌదరి, ట్రేడర్స్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, లోడగల కామేష్ యాదవ్ లతో పాటు నియోజకవర్గ ముఖ్య టీడీపీ నాయకులు శిబిరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. రక్తదాతలకు ధ్రువపత్రాలను ఎమ్మెల్యే శిరీష అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎంఎంఎస్‌లో నిధులు స్వాహా బాధ్యుల పై చర్యలేవి...?

మూడేళ్లు గా మారని ఓబిలు...!..

సామాజిక కార్యకర్త సదాశివుని ప్రకాష్ ప్రకాష్

విశాలాంధ్ర - మందస : మండల వెలుగు కార్యాలయం లో ఎం.ఎం.ఎస్.లో లక్షల రూపాయల నిధులు స్వాహా జరిగాయన్న ఆరోపణలు నేపథ్యంలో జరిగిన దర్యాప్తు అనంతరం సంబంధిత బాధ్యుల పై నేటి వరకు చర్యలు లేకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రముఖ సామాజిక కార్యకర్త సదాశివుని ప్రకాషరావు ప్రశ్నించారు. బుధవారం మందస లో విలేకరులతో మాట్లాడుతూ గత ఏ.పి.ఎం. హయాంలో ఎం.ఎం.ఎస్. లెక్కల్లో తేడాలున్నాయని, సరైన రసీదులు లేవని, నగదు రూపేణా అడ్వాన్స్ గా నిధులు డ్రా చేసి స్వాహా చేశారన్నా ఆరోపణలు వెలుగు చూశాయన్నారు . ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో గత ఏ.పి.ఎం. చేసిన అవినీతిని కప్పి పుచ్చికోనేందుకు నాయకుల వద్ద మెప్పు కోసం బొకెలకు, బ్యానర్ల కోసం వేలాది రూపాయాలు ఖర్చు చేసినట్లు అడిట్ నివేదికలో, జిల్లా అధికారులు దర్యాప్తు లో సైతం నిరూపణ అయినట్లు ప్రచారం జరుగుతుందని అన్నారు. అయినప్పటికీ జిల్లా అధికారులు సంబంధిత బాధ్యులపై చర్యలు లేకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ అవినీతి లో జిల్లా అధికారులు పాత్ర పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు . ఇదిలా ఉంటే మండల స్థాయిలో మహిళా సమైక్య కు ప్రతీ ఏటా పాలకవర్గం ఎన్నికలు జరగాలి. అంతకు ముందు గ్రా గ్రామఖ్య సంఘాలు ఎన్నికలు నిర్వహించాలి. గ్రామఖ్య సంఘాలలో ఎన్నికైన సభ్యులు మండల స్థాయిలో జరిగే మండల మహిళా సమైక్య కు పాలకవర్గం సభ్యులు గా ఉంటారు. అయితే మూడేళ్లు గా ఒకే పాలక వర్గం తోనే ఎం. ఎం. ఎస్. పాలన సాగిస్తున్నారు. వీటిపై జిల్లా యంత్రాంగం దృష్టిసారించక పోవడం లో కారణం ఏమిటని ఆయన నీలాదీశారు. వీటన్నిటికి జిల్లా అధికారులు మద్దతు ఉందన్న అనుమానం కలుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో గత ఏ.పి.ఎం. చేసిన అవినీతి పై సమగ్ర దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు.వీటిపై కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్నో ఏళ్ల అనంతరం కనిపించిన వయోజన విద్యాశాఖ పుస్తకాలు

విశాలాంధ్ర - జలుమూరు : దేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం అన్ని రంగాల్లో దేశం వెనుకబడిన కారణంగా ప్రపంచ దేశాలు 1964 అన్ని దేశాల విద్యాశాఖ మంత్రులు సమావేశాన్ని ఏర్పాటు నిర్వహించింది. డెహరాన్ పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్ని రంగాల్లో దేశం వెనుకబడిన గల కారణాలు నిరక్షరాస్యతని ఈ సమా వేశంలో నేతలు గుర్తించారు. అప్పటినుండి భారతదేశంలో ప్రత్యేకంగా వయోజన విద్య శాఖను ఏర్పాటు చేశారు. ఉన్న విద్యా శాఖలతో పాటు ఈ శాఖను ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినం సెప్టెంబర్ 8న గుర్తించి ఆనాటి నుండి మొన్న నిన్నటి వరకు పథకాలు పేరు మారిన అక్షరాస్యత అభివృద్ధి లక్ష్యంగా పనిచేశాయని పలువురు పెద్దలు అభిప్రాయ వ్యక్తపరిచారు. కొంతకాలం అక్షర క్రాంతి కార్యక్రమం తో శ్రీకాకుళం జిల్లా కొంతమేరకు నిరక్షరాస్యులను తొలగించ గలిసిందని చెప్పక తప్పదు. ఈ శాఖ ఆధీనంలో జిల్లా కేంద్రంలో శ్రీకాకుళం, టెక్కలి, సోంపేట ప్రాజెక్టు లను ఏర్పాటు చేసి ఒక్కొక్క ప్రాజెక్టు కింద 100 మంది వాలంటరీ నిర్మించింది. ప్రతి ఏటా ఒక్కొక్క ఏడాది ఒక సెంటర్ నుండి 30 మంది అక్షరాసులు నమోదు చేసి కనీసం 15 మందికైనా అక్షరాస్యతలో తీర్చిదిద్దగలగాలని మేధావులు నిర్ణయించారు. కొన్ని అనివార్య కారణాల వలన ఆ శాఖ పదేళ్ల క్రితం మూతపడింది. నేడు మండల కేంద్రంలో సారవకోట వెలుగు కార్యాలయం వద్ద విజయవాడ నుండి వచ్చిన పుస్తకాలను చూసి పలువురు ఆశ్చర్యపోయారు. ఇప్పటికైనా ఈ శాఖను పటిష్టంతో చేసి నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలని పలువురు మేధావులు కోరుతున్నారు.

ఉచిత పశువైద్య అవగాహన సదస్సులు సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్ర ప్రభుత్వం గత రెండు రోజుల క్రితం నుండి ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య అవగాహన సదస్సులను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని నరసన్నపేట నియోజక వర్గ శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తి అన్నారు. జలుమూరు మండలం లింగాలవలస గ్రామంలో బుధవారం జరిగిన ఉచిత పశు వైద్య అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సంబంధిత శాఖ తరపున పశువులకు అవసరమైన మందులు వాటి ఆరోగ్య పరిరక్షణ పలు అంశాలను అధికారులు వివరిస్తారని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు రైతాంగానికి ఎంతో మేలుని ఎమ్మెల్యే అన్నారు. గ్రామ స్థాయిలో గోశాలను ఏర్పాటు చేస్తున్నారని సూచించారు. ఆయనతోపాటు పశుసంవర్ధక శాఖ టెక్కలి జేడి జయరాజు, స్థానిక వైద్యాధికారిని ముద్దాడ దీప్తి, స్థానిక సర్పంచ్ దుంగ స్వామి బాబు, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, ఆ పార్టీ నేతలు గుండ మన్మథరావు, అధికారులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

పలాస కాశీబుగ్గ ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సన్నహాలు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ వీర గున్నమ్మ ప్రెస్ క్లబ్ సొంత భవనం నిర్మాణం చేపట్టేందుకు జర్నలిస్టులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు బుధ వారం స్థానిక పాత పోలీస్ కాలనీ వీధిలో ఉన్న ప్రెస్ క్లబ్ కు కేటాయించిన ఖాళీ స్థలాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు పరిశీలించారు. భవన నిర్మాణానికి వేగవంతంగా పనులు చేపట్టేందుకు ముహార్తం కూడా ఖరారు చేశారు. కొద్ది రోజుల్లో పనులు ప్రారంబి స్తామని సీనియర్ జర్నలిస్టు మహారణ తెలిపారు. ప్రెస్ క్లబ్ ఖాళీ స్థలాన్ని అమ్మే సారని వదంతులు ఎవరు నమ్మవద్దని అన్నారు. ఖాళీ స్థలాన్ని పరిశీలించిన వారిలో ఎపియు డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షులు చిక్కోలు జగదీష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు (ఎలక్ట్రానిక్ మీడియా) నేతాజీ, సీనియర్ జర్నలిస్టులు అంది రామకృష్ణ, నాని, తిరుమల, బోసు, నాగరాజు, రమేష్, వాసు, మేఘన, పల్లి కృష్ణ కుమార్, గణేష్, రవి శంకర్ పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : శ్రీకాకుళం జిల్లా, జె.ఆర్ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల వెలదుటీ నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తేదీ 20.01.2025 దినాన నమోదు కాబడిన క్రైమ్ నెంబర్ 21/2025 పోక్సో కేసులో నిందితుడుని 21.01.2025 మధ్యాహ్నం 3 గంటల సమయమున మధ్యవర్తుల సమక్షంలో బంటుపల్లి గ్రామం, రణస్థలం మండలం వద్ద జె.ఆర్.పురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.చిరంజీవి తన సిబ్బందితో నిందితుడుని అదుపులో తీసుకొని అరెస్టు చేయడం జరిగిందని, బుధవారం కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరు పరుస్తున్నట్లు శ్రీకాకుళం సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేసు యొక్క పూర్వపరాలను డీఎస్పీ సిహెచ్ వివేకానంద వెల్లడించారు.

మోడుబారిన వృక్షంతో పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట గ్రామీణ ఉపాధి కార్యాలయం ఆవరణలో ఉన్న మోదు బారిన వృక్షంతో ప్రమాదం పొంచి ఉందని పలువురు నుంచి విమర్శలతోపాటు భయాందోళన వెంటాడుతోంది. ఏ గాలికి ఇతర సమయాల్లో ఆ వృక్షం నేలకొరిగితే ఈ కార్యాలయం శిథిలం తప్పదని అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. చుట్టూ కొమ్మలు మొక్కలు ఏరివేసిన వృక్షం భారీ స్థాయిలో ఉండడం ఎప్పటికైనా నేలకొరిగితే కార్యాలయం మీదే పడుతుందని అక్కడికి వచ్చే వారు భయంగుప్పెట్లో మెలుగుతున్నారు. అదే చెట్టు చుట్టూ పలు శాఖ అధికారులు పలుమార్లు జరుగుతున్నప్పటికీ దాని విషయం పట్టించుకోకపోవడం శోచనీయం. ప్రమాదం జరగక ముందే దీనిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. విశాఖ ఏ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గార, శ్రీకాకుళం రూరల్ మండల ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమం ప్రజా గ్రీవెన్స్ బుధవారం నిర్వ హించారు. ప్రజా దర్బార్ లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ళ కోసం, గ్రామాల్లో రోడ్లు, కాలువలు నిర్మాణానికి అధికంగా అర్జీలు వస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలన కారణంగా గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్తు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోక పోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒకే రోజులో వేలాదిగా గ్రామసభలు నిర్వహించి పల్లెల్లోని సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో ఆయా సమస్యల పరిష్కారానికి పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపనలు నిర్వహించి నట్లు గుర్తు చేశారు. గ్రామాల్లో పూరి స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టి పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొనే దిశగా కొనసాగు తామన్నారు. ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి వేలాదిగా వినతులు వస్తుండడం చూస్తుంటే గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య ధోరణి కి నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. గ్రామ స్వరాజ్య పాలన కోసం గాంధీజీ కలలు కన్నా ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గార మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగు భాషకు ఆరాధ్యుడు గిడుగు

విశాలాంధ్ర - కవిటి : వ్యవహారిక తెలుగు బాషను గొడుగులా కాసిన వ్యక్తి గిడుగు రామూర్తి అని హెచ్ఎం బి.మల్లేశ్వరరావు అన్నారు. ఈ మేరకు బుధవారం గిడుగు రామూర్తి వర్ధంతి సందర్భంగా పాఠశాలలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయన తెలుగు బాషకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు పి.భగవతి కృష్ణశర్మ,టి. ఏకాంబరీశ్వరి శర్మ, ఉపాధ్యాయులు జానకిరావు, వాసుదేవురావు, గిరిబాబు, ఎస్ఎంసీ చైర్మన్ టి.మోహనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో... వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి అని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఏవో రాణి అన్నారు. ఈ మేరకు బుధవారం కవిటి కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పాఠశాల ఏవో రాణి చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏవో రాణి విద్యార్థులకు గిడుగు రామమూర్తి తెలుగు భాషకు చేసిన సేవలు గ్రాంథికంలో ఉన్న తెలుగు భాషను వాడిక భాషలో అనగా వ్యవహారిక భాషలోకి మార్చి అందరికీ అణువుగా మాట్లాడేటట్లు చేసిన వ్యక్తి గిడుగు రామ్మూర్తిని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ఆశ యాలు ప్రతి ఒక్క విద్యార్థి పాటించిన నాడు సమా జం బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రబీ సాగును ప్రతి రైతు ప్రభుత్వ కార్యాలయంలో నమోదు చేసుకోండి

ఏడీ రవీంద్ర భారతి

విశాలాంధ్ర - జలుమూరు : ప్రస్తుతం రబీ సాగు చేస్తున్న ప్రతి రైతు ప్రభుత్వ నమోద చేసుకోవాలని నరసన్నపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కోడూరు రవీంద్ర భారతి అన్నారు. జలుమూరు మండలం కర వంజ, కూర్మనాధపురం రెవెన్యూ గ్రామాలలో బుధవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మొక్కజొన్న, వేరుశనగ ఇతర అపరాల పంటలను కూడా నమోదు చేసుకోవలసిన బాధ్యత రైతులపై ఉందని ఆమె అన్నారు. మీ పరిధిలో ఉన్న వ్యవసాయ సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఆమెతో పాటు వ్యవసాయ అధికారి కొంక్యాన సురేష్, స్థానిక సిబ్బంది గర్వం మాజీ సర్పంచ్ జుత్తు అప్పలనాయుడు, గుగ్గిలి సర్పంచ్ ప్రతినిధి గర్వంచ కూర్మారావు, పలువురు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

60 మంది విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాల మోడల్ స్కూల్ అప్ గ్రేడ్ : డిఈఓ చైతన్య

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్రంలో 117 జీవో కు సవరణలు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు ప్రాప్తికి ప్రతి ప్రాథమిక పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠశాల గా అప్డేట్ చేస్తూ ఐదు మంది ఉపాధ్యాయులు నియమించడానికి ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య తెలిపారు. మండల కేంద్రం సారవకోట జిల్లా పరిషత్‌హైస్కూల్ సారవకోట మండలంలో జరిగిన వర్క్ షాప్ లో 19 పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠశాలగా గుర్తిస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ వర్క్‌షాప్ ను పరిశీలించడానికి జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు మండల విద్యాశాఖ అధికారి ఎం వెంకటరమణ, సిబ్బంది చాణక్య ప్రతినిధులు పాల్గొన్నారు.

సమాజహిత రచనలు అవసరం : వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : సమాజహిత రచనలు అవసరమని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. వర్సిటీలో బుధ వారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామ్మూర్తి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాషకు, వాడుక భాషకు గిడుగు పట్టం కట్టారన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన భాషా అధ్యయనవేత్త, కథకులు డాక్టర్ అల్లంశెట్టి చంద్రశేఖరరావు మాట్లాడుతూ సవర భాషా ప్రాచుర్యానికి, నిఘంటువు రూపకల్పనకు, వ్యవహారిక భాష ఉన్నతికి గిడుగు ఎంతగానో పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అనూరాధ, వర్సిటీ ఎస్వో డాక్టర్ సామ్రాజ్యలక్ష్మి, శ్రీకాకుళం సాహితీ స్రవంతి కన్వీనర్ కె.శ్రీనివాస్, ఎన్. రమణారావు, వర్సిటీ అధ్యాపకులు డాక్టర్ కె.ఉదయకిరణ్, డాక్టర్ జి.లీలావరప్రసాదరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ అల్లంశెట్టి చం ద్రశేఖరరావు రాసిన గిడుగు దర్శనం పుస్తకాన్ని ఆవిష్కరించారు.

వికలాంగులకు ట్రై సైకిళ్ళ పంపిణీ

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో గాతలవలస పంచాయతీ యాట్ల బసివలస గ్రామంలో బుధవారం వికలాంగులకు స్థానిక సర్పంచ్ మెండ శ్రీనివాసరావు, మెండ ఆదిలక్ష్మి, ఎం పి టి సి యాగటి లక్ష్మణరావు చేతుల మీదుగా వికలాంగులకు త్రిచక్ర వాహనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్మీ రిటైర్డ్ బోర వెంకట్రావు, యశోద పట్నాన రామారావు, బమ్మిడి కృష్ణ, కూర్మారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ వి.సందీప్‌కుమార్ అన్నారు. చిలకపాలెం జంక్షన్లో పోలీసులు, నాగార్జున అగ్రికెమ్ సిబ్బంది సంయుక్తంగా బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనచోదకులు తగిన నిబంధనలు పాటించాలన్నారు. జంక్షన్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున అగ్రికెమ్ పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక మోటారు వాహనాల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆమ దాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం తెలిపారు. ఆమదాలవలస పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రం వద్ద న్యూ శ్రీకాకుళం బ్లడ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, యువత హాజరు కావాలని సూచించారు. రక్తం దానం చేయడం వలన ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు అవకా శం ఉంటుందన్నారు. ఒకరు చేసే రక్తదానం వలన నలుగురు ప్రాణాలను కాపాడవచ్చునని చెప్పారు. రక్తదానంపై అపోహలు వీడి స్వచ్ఛందంగా పాల్గొ నాలని పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

అపరాలలో సస్యరక్షణ చర్యలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రస్తుతం రబీ పంటకాలంలో సాగుచేస్తున్న అపరాలలో, రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణంలో తేమ అధికంగా ఉన్నందున ప్రతికూల పరిస్థితుల్లో అపరాల్లో తెగుళ్ల ఆశించే అవకాశం ఉందని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు అన్నారు. సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. తగు సస్యరక్షణ చర్యలు తీసుకుని తెగుళ్లనుండి ఉపశమనం పొంద వచ్చున్నారు. ప్రధానంగా అపరాల్లో ఆశించే బూడిద తెగులు నివారణకు లీటర్ నీటికి 3 గ్రా. నీటిలోకరిగే గంధకం లేదా 2 మి.లి ప్రోపీకొనజోల్, ఆకుమచ్చ తెగులు నివారణకు 2 గ్రా. కార్బండాజిమ్ మోతాదులో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతుగ అవార్డు అందుకున్న తంగి రమణమూర్తి, గ్రామ వ్యవసాయ సహాయకులు దేవాదిసాయిరాజు, బాలక సాయికిశోర్ ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు తంగి విజయమ్మ, కింజరాపు ఉష, వేనమ్మ, కింజరాపు రామారావు, తంగి సంకయ్య, పెద్దిన బాలరాజు, గంగు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.